జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 25 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6



## భద్రాద్రి జిల్లాలో తొలిసారి పర్యటించనున్న గవర్నర్ విష్ణుదేవ్ వర్మ



2లో...



# మెడికల్ షాపుల... మాయాజాలం..?

**మెడికల్ షాప్ వైద్యం ఎంతవరకు నయం..?**

**డాక్టర్ రిసిప్ట్ లేకుండానే లేకుండా మెడిసిన్ అమ్మకాలు .....**

**మందుల షాపుల్లో కానరాని ఫార్మాసిస్టులు...?**

**కొరవడిన ఔషధ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ...?**

మీకు కడుపునొప్పి వస్తుందా... తల తిరిగి పోతుందా.. నిద్ర పట్టడం లేదా... మందులు తెచ్చుకునేదెలా అని ఆందోళన చెందుతున్నారా... అందుకు మీరేం హైరానా పడవలసిన పనిలేదు ఏ మందులు కావాలంటే ఇట్టే మెడికల్ దుకాణంలో దొరుకుతాయి. డాక్టర్ రిసిప్ట్. లేకపోయినా సరే మీకు అవసరమైన మందులు ఇచ్చేస్తున్నారు.. పైగా మీకున్న సమస్యలను మెడికల్ దుకాణం సిబ్బందికి చెప్తే చాలు ఏ మందులు వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు.

◆ బూర్గంపాడు, ప్రజాజ్యోతి

# కార్మికులకు నేడే దీపావళి బోనస్

**పిఎల్ఆర్ఎస్ బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల**

**గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం**

**ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు**

**నేడు కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన**



*సింగరేణి, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:*

దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం

మిగతా 2లో...



# ఉద్యోగాల... దందాపై ఆరా..!

**ఏజెన్సీ అక్రమ వసూళ్లపై ఆరా..**

**బాధితుల నుంచి వివరాల సేకరణ..**

**జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాల నియామకాలపై నజర్**

**యారో ఏజెన్సీకి చుక్కెదురు..**

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:*

జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాల దందాపై విజిలెన్స్, కలెక్టర్ కార్యాలయం అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగాల పేరిట ఏజెన్సీ నిర్వాహకులు, కొందరు అధికారులు నిరుద్యోగుల వద్ద నుండి వసూళ్లకు తెర లేపారు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా ప్రజాజ్యోతి దినపత్రిక వరుస కథనాలను ప్రచురించింది. ఈ కథనాలన్నిటికీ స్పందిస్తూ.. విజిలెన్స్, కలెక్టర్ కార్యాలయం, సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని ఏజెన్సీలు, దళారులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసిన తతంగంపై విచారణ చేపట్టినట్లు సమాచారం. బాధితుల వద్దకు వెళ్లి ఎవరెవరికి ఎంత డబ్బులు అందజేశారనే విషయమై వివరాలను గోప్యంగా సేకరిస్తున్నారు. జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాల, నర్సింగ్ స్కూల్ తోపాటు ఫారెస్ట్ విభాగంలోను

మిగతా 2లో...

## భద్రాద్రి జిల్లాలో తొలిసారి పర్యటించనున్న గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

*భద్రాచలం, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:*

జిల్లాలో తొలిసారిగా పర్యటించేందుకు రాష్ట్ర గవర్నర్ విచ్చేసారు. గురువారం బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ కు చేరుకున్న గవర్నర్ కు జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తోపాటు పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు గవర్నర్కు స్వాగతం పలికారు. పోలీసు అధికారులు కవాతుతో గవర్నర్ కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సీతా రామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వెళ్లిన ఆయనను ఆలయ ఈవో, అర్చకులు సాంప్రదాయం పరంగా పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాయాలను అందించారు. నేడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పూజలు చేయనున్నరు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నేడే దీపావళి బోనస్

(మొదటి పేజీ తరువాయి...)

కావడం విశేషం. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్నదాదాపు 40వేల మంది కార్మికులకు ఇది వర్తిస్తుంది.జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నాను. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఇందులో భాగంగా బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ బలరామ్ పర్సనల్, ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని, కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ షాపుల మాయాజాలం..?

*బూర్గంపాడు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:*

బూర్గంపాడు మండల వ్యాప్తంగా కొన్ని మెడికల్ దుకాణాల్లో యదేచ్ఛగా సాగుతోంది. ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించడం కేసులు నమోదు చేయటం ఆపై చేతులు దులుపుకొని పోవడం పరిపాటయింది. మెడికల్ షాప్ వైద్యం ఎంతవరకు నయమో ఒకసారి గమనిద్దాం... నిజానికి ఏ మందులకైనా డాక్టర్ రిసిప్ట్ ఉంటేనే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులు ఇవ్వాలి. ఈ నిబంధలను ఒక్క మెడికల్ షాప్ నిర్వాహకులు కూడా పాటిస్తున్న దాఖలాలు లేవు. రోగి కానీ అతని తాలూకా వ్యక్తి గాని వచ్చి ఫలానా మందులు కావాలంటే రిసిప్ట్ లేకుండా ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా కార్డియాలజీ న్యూరాలజీ బ్రెయిన్ స్ట్రోక్ అబార్షన్ డయాబెటిక్ బీపీ మెడికల్ షాపులో మాయాజాలంలో దోస్తులు ఉంటాయి. రోగి తీవ్రత వయసును బట్టి డాక్టర్లు డోసులు నిర్ణయిస్తారు. రిసిప్ట్ పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ ఆ మేరకే మందులు ఇవ్వాలి. ఆ తరువాత రోగి మరోసారి వచ్చి వాటిని కావాలని అడిగితే ఇవ్వకూడదు. కాలపరిమితి దాటిన మందులు నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయని మండలంలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే రోగి అడిగిన మందులు లేకపోతే దానికి బదులు మరో కంపెనీ చెందిన మందులు నిర్వాహకులు అంటగడుతున్నారు. కానీ ఎలాంటి అవగాహన లేని వారు చేస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. కాలం చెల్లిన మందులు వేసుకున్న వారికి వ్యాధి తగ్గపోగా కొత్త వ్యాధులు వస్తున్నాయి. దీంతో మండలంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మందుల దుకాణాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ నిత్యం తనిఖీ చేస్తూ ఆయా దుకాణాలను లైసెన్స్ ఉందా సర్టిఫికెట్ ఉన్న ఫార్మాసిస్టలు దుకాణం నిర్వహిస్తున్నారనే అనే విషయాలతో పాటు జరుపుతున్నారా.. అనేదానిపై ఇకనైనా అధికారులు దృష్టిసారించి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.. ప్రజలు ఏమైనా వాళ్లకి ఎటువంటి ఇబ్బంది లేదు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే మండల కేంద్రంలో విచ్చలవిడిగా ఆర్ఎంపీ డాక్టర్లు వారే మెడికల్ షాపులు నిర్వహిస్తూ ఏమీ తెలియని అమాయకుల నుండి కాసులు గుంజుకుంటూ మేడలు కట్టిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి సంసారాలు హ్యాపీగా కొనసాగుతూనే ఉన్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు.

# ఉద్యోగాల దందాపై ఆరా..!

(మొదటి పేజీ తరువాయి...)

సమాచారం సేకరిస్తున్నారని తెలుస్తోంది. మెడికల్ కళాశాలల్లో చేపట్టిన ఔట్ సోర్సింగ్ నియమకాలలో ఇప్పటికే కనీస అర్హత లేనందున 23 మంది విధులను నిలిపివేశారు. అందుకు సంబంధించి అర్హత, నైపుణ్యం గల అభ్యర్థులని ఇవ్వాలని, లేదంటే ఇతర ఏజెన్సీ లకి అవకాశం కల్పిస్తామని యారో ఏజెన్సీకి నోటీసులు సైతం అందాయి. దీంతోపాటు ఎటువంటి కొత్త నియామకాల బాధ్యతను సైతం యారో ఏజెన్సీకి ఇవ్వమని కలెక్టర్ కార్యాలయం తెల్చి చెప్పినట్టు సమాచారం. ఈ మధ్య జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం నుండి ఔట్సోర్సింగ్ పద్ధతిన వైద్య శాఖలో నింపవలసిన 155 భర్తీ ల గురించి వెలువడిన నోటిఫికేషన్ కు సంబంధించి.. నిర్వహణ బాధ్యతలు తమకే కేటాయించాలని యారో ఏజెన్సీ కోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. అయితే ఈ అంశంపై జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకోవాలని కోర్టు తెలిపింది. దీనిపై స్పందించిన కలెక్టర్ జీతేష్ వి పాటిల్ యారో కు ఈ అవకాశం కల్పించలేమని ఏజెన్సీ నిర్వాహకులకు నోటీసులు అందించారు. అయితే ఈ ఏజెన్సీ పై ఇప్పటికే వస్తున్న అనేక ఫిర్యాదుల నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతోపాటు ఈ ఏజెన్సీ గతంలో వైద్య కళాశాల, నర్సింగ్ స్కూల్ లలో నియమించిన విధానంపై కూడా సమగ్ర సేకరణ సేకరించేందుకు జిల్లా కలెక్టర్ అధికారలకు ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతోపాటు ఇప్పటినుండి జిల్లాలో పనిచేస్తున్న వివిధ ఏజెన్సీల పనితీరు ఉద్యోగ నియామక సమయంలో అవి అనుసరిస్తున్న విధానాలపై దృష్టి సాధించేందుకు సంబంధిత విభాగం సిద్ధమవుతోంది. గత కొంతకాలంగా విచ్చలవిడిగా వివిధ ఏజెన్సీ నిర్వాహకులు నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ పైత్యం వైద్య విభాగంలో తారస్థాయికి చేరింది. కొందరు సిండికేట్లుగా ఏర్పడి ఏజెన్సీకి ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. దీంతో ఈ వసూళ్ల సమస్య మరింత జటిలంగా మారింది. అయితే దీనిపై ప్రజా జ్యోతి వరుస కథనాలు ప్రచురించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం.. ఈ అక్రమ వసూళ్ల దందాకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు సిద్ధమయింది.

# పదేళ్ల మీ పాలన చూసే ప్రజల ఫలితాన్నిచ్చారు

**ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు**

**ప్రజల మనిషి ఎమ్మెల్యే జారే**

**గత ప్రభుత్వానికి పదేళ్ల పాలనలో గుర్తులేని తాళ్లపాయ బ్రిడ్జి, ఎన్నికల ముందే గుర్తొచ్చింది....**

**రాజకీయ లబ్ది కోసమే ఆందోళనలు...**

**ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి...**

**గిరిజనుల సౌకర్యార్థం రైలింగ్ వంతెన నిర్మాణం**

**కాంగ్రెస్ యువనాయకుడు కారం సుదీర్**




*ములకలపల్లి, అక్టోబర్24, ప్రజాజ్యోతి:*

రాజకీయ లబ్దికోసమే కొంతమంది వ్యక్తిగత స్వార్థంతో ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మాజీ సర్పంచులు కారం సుదీర్, సున్నం సుధాకర్, కిసరి శ్రీను, కుంజా రవిలు హెచ్చరించారు. గురువారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ కొంత మంది రాజకీయ లబ్దికోసమే అమాయక గిరిజనులను అడ్డు పెట్టుకొని, పబ్బం గడుపుతున్నారన్నారు. గ్రామపంచాయతీలో ని ఏడూ గిరిజన గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారని వారిపై కపట ప్రేమ కురిపిస్తూన్నారన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత లాభంకోసం ఆందోళనలు సరైనది పద్దతి కాదని విమర్శించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని గత మీ పదేళ్ల పాలన చూసే ప్రజలు ఫలితాన్ని ఇచ్చారాన్న విషయం మార్చిపోవద్దన్నారు. వాస్తవం స్థానికులకు తెలుసని, గత రెండుసార్లు పాలించిన ప్రభుత్వం ఏనాడు తాళ్లపాయ ప్రజల అవస్థలు పాటించుకోకుండా ఎన్నికల ముందు హడావుడి గా శంకుస్థాపన చేసి వదిలేసిందన్నారు. శంకుస్థాపన చేసి లోలేవల్ బ్రిడ్జి కూల్చింది సేడ్ అప్రోచ్ నిర్మించింది సైతం గత ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ప్రణాళిక లేకుండా పనులు చేసి ప్రస్తుత ప్రభుత్వం పై, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పైనిందలు వేయడం సరికాదన్నారు. రహదారి లేకపోవడంతో ప్రజల అవస్థలు గుర్తించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సుమారు పది లక్షల వ్యయంలో రైలింగ్ వంతెన నిర్మించారని తెలిపారు. ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభం అయ్యే సమయానికి వ్యక్తిగత, రాజకీయ లబ్దికోసం కొంతమంది అమాయక ప్రజలను రెచ్చగొట్టి, ఆందోళనలు చేస్తూ, ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని అన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పిన నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే, మంత్రులపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# జెకె5 ఓసిలో పర్యటించిన సివిల్ ట్రైని అధికారులు





**ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె5 ఓసిలో గురువారం సివిల్ ట్రైని అధికారులు పర్యటించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమోహన్ వ్యూ పాయింట్ నుండి ఓసి పని స్థలాల వివరించారు. అనంతరం వారు ఓసిలోని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులు, సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అవలంభిస్తున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా డంప్ యార్డ్ పై ఉన్న ప్లాంటేషన్, సైట్ ఆఫీసులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఆయస్ తేజస్విని, ఐఎఫ్ఎస్ విపుల్ సింఘాల్, ఐఆర్ఎస్ అనిత మీనా, ఐఎఎస్ అల్తమష్ ఘజి, సర్వే అధికారి నాగేశ్వరరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్పి లో సహపంక్తి భోజనాలు



**ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సిహెచ్పి శ్రీ దుర్గా భవాని మాత ఆలయ కమిటి ఆధ్వర్యంలో గురువారం దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని సహపంక్తి భోజనాలను జియం జాన్ ఆనంద్, అధికారి క్రిస్టఫర్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, వర్క్ షాపు డిజియం నాగరాజు నాయక్, ఇంజనీర్ పవన్, స్టోర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు, అలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ



**టేకులపల్లి, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి:**

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తు ఈనెల 25వతేదీన జాతీయ మాల మాహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్యర్యంలో తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయలని టేకులపల్లి మండల మాలమహానాడు అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్ తెలియజేశారు. అనంతరం పాదయాత్ర ఈనెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 27వతేదీన టేకులపల్లి మండలం సులానగర్ పాదయాత్రగా వస్తారని వారు తెలిపారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామము నుండి మాలలు అందరూ కలిసి ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య, దేవరాజు, తోడేటి యాకోబు, కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్, బల్లెంప్రకాశం, కాలే ప్రసాద్, రాసమళ్ళ నరసయ్య, మీసాల ఆదాము , బల్లెం పుష్పరాజ్, గారే పృద్వి , పల్లిఅశోక్, ఊళ్ళోజీ ఉదయ్, కోప్పుల లక్ష్మిప్రసాద్, కర్లపూడి సునీల్, కొప్పులసురేష్ బాబు, గుంటి భాస్కర్, దమళ్ళ చెన్నయ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో బుర్రకథ కళాజాత బృందం



**జూలూరుపాడు :అక్టోబర్ 24, ప్రజా జ్యోతి**

జూలూరుపాడు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో చీపురుగూడెం విలేజ్ నందు ఆర్థిక అక్షరాస్యత యం వి రూరల్ ఫోక్ ఆర్టఆర్గనైజేషన్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై బ్యాంకు రుణాలపై సామాజిక భద్రత పథకాలు ఎస్బిఐ జనరల్.ఇన్సూరెన్స్ పథకాలు డిజిటల్ సేవలు సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి ముఖ్యంగా పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛత సేవ గురించి పరిసరాల పరిశుభ్రత గ్రామమంతగా పరిశుభ్రంగా ఉండాలని అంశాల గురించి కూడా గ్రామీణ వికాస బ్యాంకు వారు.తెలియజేశారు ఈ కార్యక్రమానికి బ్యాంకు మేనేజర్ సురేష్ ఫీల్డ్ ఆఫీసర్ కొమురయ్య.బుర్రకథ కళాజాత బృందం విజయ్ ప్రతాప్ ప్రేమ్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం అమ్మకాలు

## ★ వైన్ షాప్ తో సిండికేట్ అయ్యి బెల్ షాపులో అమ్మకాలు

## * సిండికేట్ దందా నిర్వహించే షాపులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన డిమాండ్..!

**టేకులపల్లి, అక్టోబర్24, ప్రజాజ్యోతి:**

ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి మండలాలలో అధిక రేట్లకు మద్యాన్ని వికరిస్తున్నారని సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఇల్లందు ఎక్సైజ్ శాఖ ఎస్ఐ అచ్చరావుకు ఆ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని వారు ఆరోపించారు. వైన్ షాపులా గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పోడుస్తూ వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని వారు ఆరోపించారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ బాటిల్, బీర్బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారాని వారు తెలిపారు. మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి బిడ్డలు దళిత కూలీ, నాలి, వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుందని వారు ఆరోపించారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న అన్నిమండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అక్కడ 1/ 70 యాక్ట్ ,పీసాచట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్టు షాపుల ద్వారా నిరక్షరాశులయిన అమాయక గిరిజనులను ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. మారుమూల గ్రామాలలో సైతం అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం దొరకడం వలన గ్రామ ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో గొడవలకు దారి తీస్తుంది అని ఆరోపించారు. ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని బాటిళ్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్,నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, రమేష్ నాయక్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భద్రాచలం ఎంవీఐగా సంగం వెంకటపుల్లయ్య

**భద్రాచలం, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**



భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా సంగెం వెంకటపుల్లయ్య గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కిషన్ పదవీవిరమణ చేయడంతో ఆయన స్థానంలో సత్తుపల్లిలో పనిచేస్తున్న వెంకటపుల్లయ్య భద్రాచలం ఎంవీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించి వాహనదారులు వాహన నిబంధనలు పాటించాలని, అన్ని పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిజిటి ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తు ఆహ్వానం

**ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఇల్లందు బాలుర–1 లో ఖాళీగా ఉన్న టిజిటి ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. టిజిటి ఇంగ్లీష్, టిజిటి సోషల్ విభాగాలలో ఖాళీలు ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టులలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, బిఈడి, టెట్ అర్హత కలిగి ఉండాలని కోరారు. తెలంగాణ మైనారిటీస్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ (టిజియంఆర్ఈఐఎస్) నందు టీచింగ్ లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్య ఇవ్వడం జరుగుతుందని, 18 నుంచి 44 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో పాటు ఈ నెల 28 సాయంత్రం 4 గంటల వరకు ఇల్లందు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నందు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9515523864, 9110360408, 9866140158 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, అక్టోబరు 24 ప్రజాజ్యోతి:**

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామి వారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, అరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో అయోడిన్ పై అవగాహన

**టేకులపల్లి, అక్టోబర్24, ప్రజాజ్యోతి:**

మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో గురువారం బద్దుతండా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోపిల్లలకు, ఉపాధ్యాయులకు అయోడిన్ పై అవగాహన కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్ గ్రంధి పనిచేయక థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి అవ్వదని తద్వారా శరీరంలో జీవక్రియలు తగ్గిపోయి ఆహారం శక్తిగా మారి ఖర్చుయిపోకుండా కొవ్వుగా నిలవజేయబడి బరువు పెరుగుతారని అలాగే గర్భధారణ సమస్యలు, బలహీనత, అలసట, జుట్టు ఊడిపోవడం చర్మం పొడి బారిపోవడం పిల్లల్లో వయసుకు తగ్గ చురుకుదనం లేకపోవడం, పెరుగుదల లోపం, జ్ఞాపక శక్తి తగ్గడం, చదువులో ఆటల్లో ప్రతిభ చూపలేకపోవడం పుట్టుకతో చెవుడు, మూగతనం, మరుగుజ్జుతనం, కండరాలు బిగుసుకుపోవడం, గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున భారత ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని అందుకని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలని దీనితో పాటు సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు రొయ్యలు గుడ్లు, పాలు, పాల పదార్థాలు అన్నిరకాల తాజా ఆకుకూరలు కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశాంత్ కృష్ణవా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, ఆరోగ్య సహాయకురాలు స్వప్న స్టాఫ్ నర్స్ భవాని ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు కవితా, మంగమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులకు చెక్కుల అందజేత




**భద్రాచలం, అక్టోబర్ 24 ప్రజాజ్యోతి:**

గిరిజన సంక్షేమశాఖ గురుకులం పాఠశాల, కళాశాలల్లో చదివి నీట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులను ఐటీడీఏ పీవో రాహుల్ గురువారంతన చాంబర్ లో ప్రత్యేకంగా అభినందించి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ కింద ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున చెక్కులను అందజేశారు. గుండాల మండలానికి కి చెందిన వజ్రా వీరకుమారి ఎస్టీ ర్యాంక్ 267, అలిండియా ర్యాంక్ 217,529, స్టేట్ర్యాంక్ 3192, ఏటూరు నాగారం మండలానికి చెందిన కుడుముల సాత్విక ఎస్టీ ర్యాంక్ 471, ఆలిండియా ర్యాంకు 265500, స్టేట్ ర్యాంక్ 4675, వెంకటాపురం మండలానికి చెందిన పూనెం గీతాంజలి ఎస్టీ ర్యాంక్ 411, ఆలిండియా ర్యాంకు 253182, స్టేట్ ర్యాంక్ 4274, గుండాలకు చెందిన ఇర్పా అమృత తరణి ఎస్టీ ర్యాంక్ 453, ఆలిండియా ర్యాంక్ 262251, స్టేట్ ర్యాంక్ 8340 సాధించి ఎంబీబీఎస్ సీట్లు దక్కించుకున్నారని, వారు వైద్యవృత్తిలో శిక్షణ పొంది పలువురికి వైద్యసహాయం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, సున్నం రాంబాబు, ఖమ్మం డీడీ విజయలక్ష్మి, ఆర్సీవో నాగార్జునరావు, ఏసీఎంవో రమణయ్య, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా జాతీయ నేతలతో నియోజకవర్గ కోఆర్డినేటర్ రాము

**బూర్గంపాడు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి**

హైదరాబాద్ లోని హోటల్ గోల్కొండ వేదికగా జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా సమావేశానికి విచ్చేసిన జాతీయ నేతలను గురువారం పినపాక నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము మర్యాదపూర్వకంగా కలిశారు. సోషల్ మీడియా జాతీయ చైర్మన్ సుప్రియ శ్రీ నెట్ , తెలంగాణ రాష్ట్ర టెలి కమ్యూనికేషన్ చైర్మన్ మన్నె సతీష్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ ల తో మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండలాల వారిగా కోఆర్డినేట్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతిపక్ష పార్టీల నుండి వచ్చే విమర్శలను తిప్పి కొట్టే క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా మండల కోఆర్డినేటర్లతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం చేసేందుకు శ్రేయశక్తులు కృషి చేస్తున్నానని తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా సమావేశంలో జరిగిన పలు అంశాలను ఆయన ప్రస్తావించారు నియోజకవర్గ సోషల్



మీడియా కోఆర్డినేటర్లకు మండల కోఆర్డినేటర్లకు 5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు స్మార్ట్ కార్డు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు నియోజకవర్గాల శాసనసభ్యుల కు కోఆర్డినేటర్ సమన్వయం చేసుకునేలా తక్షణ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సమావేశంలో పేర్కొన్నారని ఆయన తెలియజేశారు

## మునగ సాగు వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను తెలుపుతున్న అధికారులు





**జూలూరుపాడు: అక్టోబర్ 24, ప్రజా జ్యోతి**

వినోబా నగర్ గ్రామపంచాయతీలో జిల్లా ప్రజా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ చంద్రశేఖర్ రైతులకు మునగ సాగు వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించిన కార్యక్రమం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. కార్యక్రమంలో జూలూరుపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండలాలు తాళ్లూరి రవి ఏపీఓ ఎంపీవో పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్, జూలూరుపాడు

## సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి ప్రతిభ



**జూలూరుపాడు, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని పాపుకొల్లు రోడ్ సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి అయినా సోడెం నరేందర్ నాథ్ భగవత్ 4వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆగష్టు 23, 24, 25 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. బహుమతి ప్రధానోత్సవం అక్టోబర్ 21న కొత్తగూడెంలోని శారదా విద్యాకుటీర్ నందు ఆర్గనైజర్ గుమలాపురం సత్యనారాయణ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సాయి ఎక్స్ లెంట్ అకాడమిక్ డైరెక్టర్ అయినా గోలి వీరభద్రం మరియు సుజాత మరియు ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోలి వీర భద్రం మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆరోగ్య పరంగా మరియు శరీర ధృడత్వం ఉండాలి అంటే యోగ ఎంతో అవసరమని ప్రస్తుత రోజుల్లో విద్యార్థుల యొక్క జీవితం యంత్రికంగా కొనసాగుతుందని, పూర్వకాలంలో లాగా ఆటలు లేవని దానివల్ల చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ ఆరోగ్య సమస్యలను అధికమించాలంటే తప్పనిసరిగా విద్యార్థులు యోగా చేస్తూ ప్రతియొక్క విద్యార్థి తన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు అదే విధంగా నరేందర్ కు మరియు తల్లిదండ్రులైన శ్రీరామ్, అరుణ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ సుజాత మాట్లాడుతూ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ నందు యోగా క్లాసులు నిర్వహించడంతో పాటు ప్రతి విద్యార్థి చదువుతో పాటు వారి ఆరోగ్యం పై దృష్టి పెట్టి చదువులో నవోదయ, గురుకులాలకు కోచింగ్ ఇస్తూ పేద విద్యార్థులకు నిత్య అండదండలు ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృంద

# గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపాడు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా గురువారం సారపాక లోని ఐటిసి గెస్ట్ హౌస్ చేరుకున్నారు ఆయనకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ,భద్రాచలం దేవస్థానం ఈవో రమా దేవి లు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. నేడు భద్రాచలం రామయ్యను దర్శించుకోనున్నారు.

# రైతాంగ సమస్యల పై చలో కలెక్టరేట్ 28 ను జయప్రదం చేయండి




**టేకులపల్లి, అక్టోబర్24, ప్రజాజ్యోతి:**

అఖిలభారతరైతు కూలీసంఘం(ఏఐ కేఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం పిలుపులో భాగంగా గురువారం రోజున టేకులపల్లి మండలం తాహాశీల్దార్కార్యాలయంముందుట, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో, ధర్నా నిర్వహించి తాహాశీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షతలు ఉప్పరబోయిన రాంమ్మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశమునుద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఉక్లా, అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐ కేఎంఎస్),జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం సత్యనారాయణ, కందగట్ల సురేందర్లుమాట్లాడుతూరైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర రాక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నేడు దేశ వ్యాప్తంగా ఉంది అని వారు ఆరోపించారు. పంటల సాగు చేయడానికి అప్పులు తెచ్చి, అప్పుల పాలైఆత్మహత్యలు చేసుకుంటున్నపరిణామాలు చూస్తున్నాం అని ఆరోపించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని అంటున్నారు కానీ అచరణలో రైతుల అభివృద్ధికి వ్యవసాయ అభివృద్ధి కి తగిన చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయింది అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 10 నెలల కాలం దాటింది.100రోజుల్లో ఆరుగ్యారంటీ హామీలు అమలు చేస్తామని చెప్పి అమలుచేయడంలో విఫలంఅయింది అని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ తక్షణంఅమలుచేస్తామనిచెప్పిఆగస్టు నెలదాకాపోడిగించినేటికీపూర్తిగా అమలు చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రుణమాఫీ కాక రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇంకా రుణమాఫీ కోసం వ్యవసాయ అధికారుల చుట్టూ,బ్యాంకుల చుట్టు రైతులు తిరుగుతున్న దుస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడిందని అన్నారు. అనేక కోర్రిలు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టే పద్ధతిలోనే నేటికీ ప్రభుత్వం వ్యవరిస్తున్నారు అని అన్నారు.ఇకా కౌలు రైతులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పెట్టుబడి సాయం రెండు పంటలకాలం అయిన నేటికీ రైతులకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర వ్యవసాయ విధానం అమలు చేయడం లేదు వారు ఆరోపించారు. ఇక సన్న రకం ధాన్యానికి మాత్రమే 500/భోనస్ ఇస్తామని అంటున్నారు. కానీ మిగిలిన దోడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదు వాపోయారు . అన్ని రకాల ధాన్యానికి, భోనస్ ఇతర పంటలు మద్దతు ధరను కల్పించాలని ప్రభుత్వాన్ని ఏఐకేఎం ఎస్ డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న,పత్తి,మిర్చి, చెరకు, పసుపు,సోయాపంటలురైతులుప్రధానంగా పండిస్తారు.పండిచిన పంటలకు మద్దతు ధర రాక రైతులు అప్పుల పాలు అవుతున్నారు. ప్రభుత్వం సరైన సమయంలో కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్ట పోతున్నారుఅనిఅన్నారు.అన్నిరకాలపంటలను ప్రభుత్వం కోనుగోలు చేయాలని డిమాండ్చేస్తున్నారు.మార్కెట్ యార్డులో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. సన్నరకం వరి ధాన్యంతో పాటు ఇతర దోడ్డురకంవరిధాన్యానికి కూడ 500/ బోనస్సు ప్రకటించాలి. అలాగే పత్తి కింటాకు 10,000రూపాయలను సరిపడు ధర ప్రభుత్వం నిర్ణయించాలి. మొక్కజొన్నకు క్వింటాకు 4000 రూపాయలు ఇవ్వాలి. ఇతర పంటలకు మిరప,పసుపు,మిర్చి,చెరకు ,సోయాబిన్ పంటలకు మద్దతు ధర కల్పించాలి. రాష్ట్ర వ్యాప్తంగా కోనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి. 2లక్షల రుణమాఫీ అమలు కానీ రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలోఉన్నారు. తక్షణం వారికి రుణమాఫీ అమలు చేయాలి.వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు రూపాయాలు ఇస్తామని హామీ ఇచ్చిన అమలు కాలేదు. వారికి వెంటనే 12వేలరూపాయాలు ఇవ్వాలి కౌలు రైతులను గుర్తించి వారికి రుణమాఫీ, పెట్టుబడి సాయం అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలి.పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వాలి. అనేక అంశాలపై గిరిజన రైతులకు, న్యాయం జరగడానికి కలెక్టరేట్ ముట్టడిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చర్ప కృష్ణ,జిల్లా నాయకులు, గోగ్గెల పాపారావు, వీరమల్ల ఉమ,భూక్య కిషన్, భూక్య శ్రీను,బట్టు రవి,కల్తి భద్రయ్య, సుభద్ర, అంజమ్మ, శీను, వెంకన్న,బట్టు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఈవోకు వినతి



**భద్రాచలం, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు ప్రజ లు గురువారం పంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఈవో కాలనీలో స్వయం పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు అయినాల రామకృష్ణ, కాలనీ మహిళలు కోట పాప, ఎస్.తస్లీమా, యన్నం సరోజిని ఉన్నారు.

# నూతన ఎంవీఐను కలిసిన టీఎన్జీవో సంఘు బాధ్యులు



**భద్రాచలం, అక్టోబర్ 24 ప్రజాజ్యోతి:**

భద్రాచలం ఎంవీఐగా సంగం వెంకటపుల్లయ్య బాధ్యతలు చేపట్టడంతో టీఎన్ఆవో అధ్యక్ష, కార్యదర్శులు డెక్కా నర్సింహారావు, గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం రవాణా కార్యాలయానికి వెళ్లి వెంకటపుల్లయ్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ట్రాఫిక్ దృష్ట్యా ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సక్రమంగా వారి గమ్యస్థానాలు చేరాలని కోరుకునే వ్యక్తుల్లో ఎంవీఐ వెంకట పుల్లయ్య ముందుంటారని అన్నారు . ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిన నర్సింహారావు, గాంధీ, శ్రీనివాస్, అంజిబాబు, హరి, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శంకర్ నాయక్ స్వదేశీ గమనం



**కొత్తగూడెం మున్సిపాలిటీ అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి ):**

ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు మన [illegible] శంకర్ నాయక్ గారు అంతర్జాతీయ స్థాయిలో దేశ విదేశాలలో ఆధ్యాత్మిక అంతర్జాతీయ స్థాయి వైద్య విధానంలో దూసుకుపోతున్న పలుదేశాల ఆహ్వానం మేరకు ఆఫ్రికా. ఆస్ట్రేలియా. కజకిస్థాన్. చైనా. పాకిస్థాన్. జపాన్. దేశాల్లో వైద్యరంగంలో నూతన టెక్నాలజీ ఉపయోగంపై శిక్షణ నివైద్య ఆరోగ్య సేవలు అందిస్తు విడివలె అమెరికా యూ స్ ఏ లో పర్యటన ముగించుకొని తెలంగాణకు రాస్త్రం వస్తున్నసందర్భంగ గిరిజనకులసంఘంనాయకులు సన్మానంచేయడంజరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడియ ప్రసాద్ నాయక్ ,, (ల్ హెపిస్ )రాష్ట్రం అధ్యక్షుడు రాజేష్నాయక్ , సేవాలాల్ సేన కాశీరాం నాయక్ ,చందర్ నాయక్ , తధికారులు పాల్గొనారు

# బతుకమ్మ చీరల పంపిణీ చేసిన మాజీ సర్పంచ్



**చర్ల, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:**

చర్ల మండలం పులిగుండాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వరా సమైక్య నందు ఉన్న చిన్నసంఘాలసభ్యులకుతెలంగాణరాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగాచేపట్టిన కార్యక్రమం బతుకమ్మలు చీరల పంపిణీ. ఈ కార్యక్రమంలో పులిగుండాల మాజీ సర్పంచ్ సోడి చలపతి చేతుల మీదుగా మహిళా సంఘాల సభ్యులకు బతుకమ్మ చీరల పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ ఉప చైర్మన్ సోడి చలపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనతో ప్రజలకు ఎంతో ఉపయోగ కరమైన పనులు చేస్తున్నదని , మహిళా లకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల కరెంటు పంపిణీ, రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, గూడు లేనినిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి ,అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ప్రజా ఆదరణతో ముందుకు పోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబి సభ్యులు, వివో ఏ, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


## ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి



**భద్రాచలం , అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:**

ఖమ్మంజిల్లాగిరిజనసంక్షేమశాఖఆధ్వర్యంలోనడపబడుతున్నపోస్ట్మెట్రిక్ వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి అన్నారు.గురువారం భద్రాచలం ఐటిడిఏసమావేశం మందిరములో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశానుసారం పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు సరఫరా చేసే వంట సామాగ్రి టెండర్ బాక్స్ తెరిచి పి ఓ అనుమతి మేరకు టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని అన్నారు. 12 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు వంట సామాగ్రి ప్లేట్లు గ్లాసులు వంట పాత్రలు గ్రైండర్ స్టీల్ కుక్కర్ ఇడ్లీ కుక్కర్లను సరఫరా చేయడానికి మహబూబ్ నగర్ , వరంగల్ ,భద్రాచలం, ఖమ్మం నల్గొండ జిల్లాల నుండి టెండర్లు దాఖలు చేశారని టెండర్లు చూపిన రేట్లు కంటే అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ సామానులు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని అన్నారు .టెండర్ సమయంలో చూపిన సామాన్లను మాత్రమే పి ఎమ్ హెచ్ హాస్టళ్లకు సరఫరా చేయాలని నాసిరకంగా ఉన్న వస్తువులు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ నాగార్జున రావు డిఎంజిసిసి సమ్మయ్య ఏటిడిఓ జహీరుద్దీన్ ఏవో నారాయణరెడ్డి సీనియర్ అసిస్టెంట్ రాంబాబు మరియు తొమ్మిది మంది ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లోజి జయమ్మ ధన్యజీవి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి :**

తన పిల్లలను సమాజంపట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దిన కల్లోజి జయమ్మ ధన్యజీవి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీనియర్ పాత్రికేయులు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ సంస్మరణ సభ గురువారం వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురంలో జరిగింది. సభకు హాజరైన కూనంనేని తొలుత జయమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, నేరెళ్ల రమేష్, మద్దెల శివకుమార్ తదితరులు వున్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలి





## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్

**ములకలపల్లి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రములో హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలం పరిధిలోని నర్సాపురంగ్రామంలోని కోటమ్మ గుడి వద్ద ఏఐటీయూసీ హమాలి కార్మిక సంఘం 6వ మండల మహాసభ నకిరేకంటి పుల్లారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి పాల్గొని మాట్లాడారు. హమాలీ కార్మికులు రెక్కల కష్టం మీద కుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు. హమాలీల కు ప్రభుత్వాల నుండి ఆర్థికం సహాయం అందటం లేదని అన్నారు. మూటలు మోసి 50 ఏళ్లకే వృద్ధులు అవుతున్నారని, చిన్న వయస్సులోనే అనేక అనారోగ్య సమస్యలతో పడుతున్నారన్నారు. తక్షణమే భవన నిర్మాణ కార్మిక చట్టం మాదిరిగా హమాలీ కార్మిక సంక్షేమ చట్టం అమలు కు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యండి యూసుఫ్, వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి షేక్ జబ్బార్, నాయకులు నరాటి రమేష్, అనుముల సాయి, మిర్యాల వెంకన్న, నిమ్మల వెంకటేశ్వర్లు, గద్దల రమేష్, ముళ్ళపూడి కేశవలు, వీరయ్య, రాంబాబు, రాచూరి రంగ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని తహసీల్దార్ పై వినతి

**ములకలపల్లి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:**

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని మూకమామిడి పంచాయతీ పిసా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ జి పుల్లారావు కు వినతి పత్రాన్ని అందజేశారు. మూకమామిడి ప్రాజెక్టు వద్ద నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల సాకుగా చూపి కొంతమంది ట్రక్టర్ యజమానులు ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారని, అక్రమ రవాణా చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు, నవీన్ కుమార్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

